పెద్ద తాళ్లకుంట పార్కును సందర్శించిన జెడ్సీ



అత్తాపూర్‌: హైదర్‌గూడ పెద్ద తాళ్లకుంట పార్కును ప్రణాళికాబద్ధంగా మరింత అభివృద్ధి చేయడానికి కావాల్సిన చర్యలు తీసుకుంటున్నట్లు దక్షిణ మండలం జీహెచ్‌ఎంసీ జోనల్‌ కమిషనర్‌ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పెద్ద తాళ్లకుంటను కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నరని స్థానికులు ఫిర్యాదు చేయడంతో దీనికి స్పందించిన ఆయన మంగళవారం పార్కును సందర్శించారు. పార్కు స్థలంలో తమ ప్లాట్లు ఉన్నాయంటూ కబ్జా యత్నం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాత లేఅవుట్‌కు సంబంధించిన జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అనుమతుల రికార్డులను ఆయన పరిశీలించారు.

తొండుపల్లి ఫ్లైఓవర్‌పై షాద్‌నగర్‌ వైపు రోడ్డు మూసివేత



షాద్‌నగర్‌వైపు దారిని మూసివేసిన ట్రాఫిక్‌ పోలీసులు

శంషాబాద్‌: తొండుపల్లి ఫ్లైఓవర్‌పై షాద్‌నగర్‌ వైపు వెళ్లే వాహనాలను మంగళవారం ఉదయం నుంచి ప్రత్యామ్నాయంగా సర్వీసు రహదారికి మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు లోడ్‌ పరీక్షలు నిర్వహిస్తున్న కారణంగా షాద్‌నగర్‌వైపు వెళ్లే వాహనాలకు ఫ్లైఓవర్‌పైకి అనుమతించడం లేదని శంషాబాద్‌ ట్రాఫిక్‌ సీఐ ప్రమోద్‌కుమార్‌ తెలిపారు. బుధవారం కూడా వాహనాలు సర్వీసు రహదారి గుండా వెళ్లాల్సి ఉంటుందన్నారు.

గ్లోబల్‌ ఎంటర్‌టైన్‌మెంట్‌ హబ్‌గా నిలబెట్టడమే లక్ష్యం

మాదాపూర్‌: భారత్‌ను గ్లోబల్‌ ఎంటర్‌టైన్‌మెంట్‌ హబ్‌గా నిలబెట్టడమే లక్ష్యమని గ్రేడియెంట్‌ ఇన్ఫోటైన్‌మెంట్‌ చైర్మన్‌ డాక్టర్‌ విమల్‌ రాజ్‌ మాథుర్‌ తెలిపారు. మాదాపూర్‌లోని తమ కార్యాలయంలో మంగళవారం వార్షిక బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాలలో భారత సృజనాత్మకత ఆర్థిక వ్యవస్థను చేయడం, ఉత్తర ఆఫ్రికా మార్కెట్లో విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరెంజ్‌ ఎకానమీ రోడ్‌ మ్యాప్‌ ప్రేరణతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



వీరలక్ష్మి అవతారంలో లక్ష్మీదేవి

రాజేంద్రనగర్‌ జోన్‌ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, చండీహోమం, సహస్ర నామార్చనలు నిర్వహించారు. ఆలయాలు, మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– రాజేంద్రనగర్‌ జోన్‌ బృందం



పూజల్లో కార్పొరేటర్‌ తోకల శ్రీనివాస్‌రెడ్డి



వెంకన్నగుట్ట వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



పూజల్లో మైలార్‌దేవ్‌పల్లి బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు వెంకటేష్‌ తదితరులు



బుద్వేల్‌ కోట మైసమ్మ ఆలయ ఆవరణలో అన్నదానం



సమతాస్ఫూర్తి కేంద్రంలో అష్టలక్ష్మి అలంకారణలో ఉన్న అమ్మవారి ఊరేగింపు



మణికొండ ఓయూ కాలనీలో..



నార్సింగిలో..

సకాలంలో వ్యాధిని గుర్తించడం అవసరం

డాక్టర్‌ లోకేశ్వరరావు

రాయదుర్గం: ప్రత్యేక కార్డియాక్‌ కేంద్రాలలో సకాలంలో శస్త్రచికిత్స చేయడం ద్వారా ప్రాణాలు కాపాడబడతాయని స్టార్‌ ఆస్పత్రి కార్డియోథోరాసిక్‌ సర్జన్, సజ్జ హార్ట్‌ ఫౌండేషన్‌ చైర్మన్‌ డాక్టర్‌ లోకేశ్వరరావు తెలిపారు. దేశవ్యాప్తంగా అధునాతన శస్త్ర చికిత్స పద్ధతులను అవలంబిస్తుండగా, పరిమిత సౌకర్యాలున్న చోట రోగ నిర్ధారణ ఆలస్యంగా జరుగుతుందని జాతీయ సర్వేలో గుర్తించారన్నారు. మంగళవారం ఆయన సర్వే వివరాలను వెల్లడించారు. భారతదేశం అంతటా అక్యూట్‌ టైప్‌–ఏ ఆర్టిక్‌ డిసెక్షన్‌ కేసులకు చికిత్స అందించడంలో గణనీయమైన తేడాలు ఉన్నట్లు సర్వేలో తేలిందన్నారు. సజ్జ హార్ట్‌ ఫౌండేషన్‌ చైర్మన్‌ డాక్టర్‌ లోకేశ్వరరావు చేసిన జాతీయ స్థాయి సర్వే 'ఇండియన్‌ జర్నల్‌ ఆఫ్‌ థొరాసిక్‌ అండ్‌ కార్డియోవాస్కులర్‌ సర్జరీ–2025' ప్రచురితమైంది. నిశ్శబ్దంగా సంభవించే అత్యంత ప్రమాదకరమైన 'ఎవోర్టిక్‌ డిసెక్షన్‌' అనేది చాలా అరుదుగా వస్తుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.దీనిపై ప్రజల్లో అవగాహన పెంచడం, వైద్యులు సకాలంలో వ్యాధిని గుర్తించడం కూడా అత్యంత అవసరమని సర్వే స్పష్టం చేసిందని డాక్టర్‌ వివరించారు.

రేపు శాంతిసరోవర్‌లో దసరా వేడుకలు

రాయదుర్గం: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్‌ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలి శాంతిసరోవర్‌లో వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం 6 గంటలకు వేడుకలను ప్రారంభిస్తారు. రావణ దహనం, బతుకమ్మ వేడుకలు, గార్బా, దాండియా రాస్‌ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మరిన్ని వివరాలకు ఫోన్‌ నంబర్‌ 040–23001234లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

దుర్గామాత అన్ని రంగాల వారికి శక్తిని ప్రసాదించాలి

మణికొండ: దుర్గామాత అమ్మవారు అన్ని రంగాల వారికి శక్తిని ప్రసాదించాలని మణికొండ మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ నరేందర్‌ముదిరాజ్, మాజీ వైస్‌ చైర్మన్‌ నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పుప్పాలగూడ విద్యుత్‌ సబ్‌స్టేషన్, మణికొండ మున్సిపల్‌ కార్యాలయాల్లో నిర్వహించిన ఆయుధ పూజలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దసరా పండగ అన్ని వర్గాల వారికి సుఖః సంతోషాలను ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంల్లో మున్సిపల్‌ కమిషనర్‌ ప్రదీప్‌కుమార్, మేనేజర్‌ శ్రీధర్, డీఈ సంజయ్, విద్యుత్‌ ఏఈ సంతోష్‌ కుమార్, ఆల్‌ కాలనీస్‌ ఫెడరేషన్‌ అధ్యక్షుడు వంశీ, బీజేపీ అధ్యక్షుడు బి.రవికాంత్‌రెడ్డి, మణికొండ మాజీ సర్పంచ్‌ యాలాల నరేష్, బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు డి.సీతారాంలతో పాటు ఆయా పార్టీల నాయకులు, మాజీ కౌన్సిలర్‌ పాల్గొన్నారు.



పుప్పాలగూడ విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ వద్ద ఆయుధ పూజలో నాయకులు

గ్రూప్‌–2 లో సత్తా చాటిన 'మనూ' విద్యార్థులు

రాయదుర్గం: మనూలోని సివిల్‌ సర్వీసెస్‌ ఎగ్జామినేషన్‌(సీఎస్‌ఈ) రెసిడెన్షియల్‌ కోచింగ్‌ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఇద్దరు విద్యార్థులు సత్తా చాటారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ నిర్వహించిన గ్రూప్‌–2 పరీక్షల్లో రాణించారు. సీఎస్‌ఈ–ఆర్‌సీఏ డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ హెచ్‌ అలీమ్‌ భాష తెలిపిన వివరాల ప్రకారం.. ఎం.డీ.నజీర్‌ అసిస్టెంట్‌ రిజిస్ట్రార్‌ ఉద్యోగానికి, చందూరి వంశీకృష్ణ తహసీల్దార్‌ ఉద్యోగానికి ఎంపికయ్యారని ఆయన వివరించారు.



ఎండీ.నజీర్‌



చందూరి వంశీకృష్ణ

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



గోల్కొండ: పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని టోలిచౌకీ ఏసీపీ సయ్యద్‌ ఫయాజ్‌ అన్నారు. మంగళవారం గోల్కొండ ఇన్‌స్పెక్టర్‌ బి.సైదులుతో కలిసి పీస్‌ అండ్‌ మైత్రి కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వినాయక చవితి ఉత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సైతం ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. గోల్కొండ కోటలో జరిగే దసరా వేడుకలు, రావణ దహన కార్యక్రమాన్ని చూడడానికి పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారన్నారు. ఈ వేడుకలను సైతం విజయవంతం చేయడానికి అందరి సహకారం అవసరమన్నారు.

జానపద నృత్యోత్సవం

మాదాపూర్‌: శిల్పారామంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం శిల్పారామం, సౌత్‌ సెంట్రల్‌జోన్‌ కల్చరల్‌ సెంటర్‌ నాగ్‌పూర్‌ సంయుక్త నిర్వహణలో లోక్‌ కళాయాత్ర జానపద నృత్యోత్సవం అలరించింది. తెలంగాణ కోలాటం, జమ్మూ డోంగ్రి నృత్యం, పంజాబ్‌ బాంగ్ర నృత్యం, ఛత్తీస్‌గఢ్‌ గెడి నృత్యం, మహారాష్ట్ర సాంగిముఖవాటే, మాస్క్‌ డ్యాన్స్‌ నృత్యాలు అలరించాయి. అలాగే రమాదేవి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనలో భాగంగా మామవతుశ్రీ సరస్వతి, అందముగా, హిరణ్మయి లక్ష్మి, కృష్ణజనన శబ్దం, అలివేలుమంగ, భో శంభో అంశాలను కళాకారులు నిషిక, ప్రేరణ, శ్రీజ, ధనుష్య, దివ్య, హర్షిని, మానస, సురేఖ, మధులిక, షణ్ముఖప్రియ పల్లవి, శ్లోక ప్రదర్శించారు.



అలరించిన స్వరలహరి

అన్నమయ్యపురంలో నిర్వహిస్తున్న నాదబ్రహ్మోత్సవ్‌– 2025లో భాగంగా మంగళవారం సాందీప్‌ స్వరలహరి వీనులవిందుగా సాగింది. శోడష కలల, కొండలలో నెలకొన్న, చాలదా, దాచుకో, నీపాదాలకు, జగదంబే సాయిమాత, అనే సంకీర్తనలను ఆలపించారు. కీబోర్డు రాజు, తబలా అజయ్‌ వాయిద్య సహకారాన్ని అందించారు. కార్యక్రమంలో శాంతబయోటిక్స్‌ వ్యవస్థాపకులు కె.ఐ వరప్రసాద్‌రెడ్డి, , ఫార్చ్యూన్‌ 500 సీనియర్‌ ఎగ్జిక్యూటివ్‌ కిరణ్మయి ప్రసంగించారు. పద్మశ్రీ డాక్టర్‌ శోభారాజు కళాకారులను సత్కరించారు.

పీహెచ్‌డీ ప్రదానం

రాయదుర్గం: మనూ పరిశోధక విద్యార్థికి పీహెచ్‌డీ డిగ్రీని ప్రకటించారు. ఉర్దూ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్‌ మాస్‌ కమ్యూనికేషన్‌ విభాగంలో ప్రొఫెసర్‌ మహ్మద్‌ఫరియాద్‌ పర్యవేక్షణలో 'హైదరాబాద్‌ నుంచి ప్రచురించబడిన ఎంపిక చేసిన ఉర్దూ, ఆంగ్ల వార్తాపత్రికల్లో అభివృద్ధి వార్తల తులనాత్మక విశ్లేషణ' అనే అంశంపై ఇచ్చిన థీసిస్‌ను పరిశీలించి పీహెచ్‌డీని ప్రకటించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

రాజేంద్రనగర్‌: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్‌ కార్పొరేటర్‌ అర్చన జయప్రకాశ్‌ వెల్లడించారు. శివరాంపల్లి శ్యామ్‌లాల్‌నగర్‌లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆమె మంగళవారం ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి నిధులను మంజూరు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ అర్చన జయప్రకాశ్‌

ప్రత్యేక పూజలు

రాజేంద్రనగర్‌: రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్‌ జయశంకర్‌ వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ గార్డ్స్‌ యూనియన్‌ ఆధ్వర్యంలో మంగళవారం దసరా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్‌ డాక్టర్‌ విద్యాసాగర్, జాయింట్‌ రిజిస్ట్రార్‌ శివాజీ, నాన్‌ టీచింగ్‌ ప్రెసిడెంట్‌ శ్రీనివాస్‌ యాదవ్, ప్రధాన కార్యదర్శి జైరాం హాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం ఉద్యోగులంతా కలిసి సామూహిక భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సంఘం అధ్యక్షుడు డి.సన్నీ, ఎస్‌.రాము, వై.నరసింహ, ఎం.బాలయ్య, ఎం.హరికృష్ణ, ఎ.దశరథ్, డి.శ్రీను, డి.కృష్ణ, బి.అనిల్‌ కుమార్, ఎస్‌.కె.అమీర్‌ పాషా, సి.నరసింహ, బి.ఎట్టయ్య, సెక్యూరిటీ గార్డ్స్‌ పాల్గొన్నారు.



పూజల్లో సెక్యూరిటీ గార్డ్స్‌ యూనియన్‌ ప్రతినిధులు

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

రాయదుర్గం: ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని, భవిష్యత్‌ తరాలకు స్వచ్ఛమైన గాలి లభించేలా చూడాలని ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్‌ ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ ఎస్‌.తేజ్‌ లోహిత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్‌ క్యాంపస్‌లో సోషల్‌ అండ్‌ ఎన్విరాన్‌మెంట్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా 'ప్లాంటేషన్‌ డ్రైవ్‌' కార్యక్రమంలో మొక్కలు నాటి ప్రారంభించారు. అనంతరం క్యాంపస్‌లో ఎఫ్‌డీడీఐ ఫ్యాకల్టీ, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్‌డీడీఐ ఫ్యాకల్టీ డాక్టర్‌ రాంబాబు ముప్పిడి,అమిత్‌పూరి గోస్వామి, సందీప్‌మిశ్రా, రిన్సి, బిందు, ఫియాజీతో పాటు ముష్కన్, సాన్వి, భవ్య, యుక్తిక, సామాజిక, పర్యావరణ క్లబ్‌ సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



క్యాంపస్‌లో మొక్క నాటుతున్న ఈడీ డా.తేజ్‌లోహిత్‌రెడ్డి

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



కిష్మత్‌పూర్‌లో..



సద్దుల బతుకమ్మ ఉత్సవాలు రాజేంద్రగనగర్‌ నియోజకవర్గం పరిధిలో అన్ని ప్రాంతాల్లో మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలు తీసుకువచ్చి అందంగా బతుకమ్మలను తయారు చేశారు. మహిళలంతా కలిసి బతుకమ్మ పాటలకు ఆటలు ఆడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను కొలనులలో నిమజ్జనం చేశారు.

– రాజేంద్రగనగర్‌ జోన్‌ బృందం



మణికొండ రెడ్డి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో..



నార్సింగిలో..



అత్తాపూర్‌ శివనగర్‌లో ..



నెక్నాంపూర్‌ వెంకటేశ్వర కాలనీలో..



మార్కండేయనగర్‌లో..



పిల్లోనిగూడలో..



రంగారెడ్డి నగర్‌ రెసిడెన్స్‌ కాలనీలో..



బండ్లగూడలో ..ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌



పుప్పాలగూడ బెగోనియా గేటెడ్‌ కమ్యూనిటీలో..



వట్టినాగులపల్లిలో..



ఇబ్రహీంబాగ్‌లో..